ఏకదంతునికి తీరొక్క పూజలు

బొజ్జగణపయ్య నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం 9వ రోజు కావడంతో చిన్న, మధ్య తరహా విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. దారి పొడవునా భాజా భజంత్రీల మధ్య యువత నృత్యాలు చేశారు. నిమ్స్ ఆస్పత్రి ఆవరణలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఇందిరానగర్‌లో నెలకొల్పిన వినాయకుడి వద్ద ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బంజారాహిల్స్/యూసుఫ్‌గూడ/బేగంపేట/అమీర్‌పేట/ఎర్రగడ్డ/వెంగళరావునగర్/పంజాగుట్ట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి)


ఇందిరానగర్‌లో భారీ గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్


వెంకటగిరి వాసవీ సేవా సమితి గణనాథుడి వద్ద పూజలు చేసిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, నవీన్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్


బోరబండ భారత్ నగర్‌లో జై భవానీ యూత్ అసోసియేషన్ గణనాథుడి వద్ద పూజలు చేసిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత


మధురానగర్‌లోని శ్రీసాయిరాం గార్డెన్స్‌లో గణనాథుడి మండపాన్ని స్టేట్ బ్యాంక్ మాజీ అధికారి లీలా భవాని ఆధ్వర్యంలో ఒక్కో రోజు ఒక్కో రకంగా అలంకరిస్తున్నారు.


ఇందిరానగర్‌లో పూజాధికాలు నిర్వహించిన కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, వెల్దండ వెంకటేష్


ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వ్యాపారవేత్త సాయికుమార్


ఫిలింనగర్‌లో పూజలు చేసిన 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకుడు నగేష్‌సాగర్ తదితరులు


నిమ్స్ ఆస్పత్రి ఆవరణలో పూజలు చేస్తున్న ఉద్యోగులు


ప్రశాసన్ నగర్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారులు


బల్కంపేట హోలీక్రాస్ హైస్కూల్‌లో పూజలు చేస్తున్న విద్యార్థులు


అమీర్‌పేట శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో జరిగిన పల్లకి సేవలో మాజీ కార్పొరేటర్ ఎలిగల మహేష్‌యాదవ్


యూసుఫ్‌గూడలో పెరుక రవి ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకుడు మాగంటి వజ్రనాథ్


ఎస్ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, దేవులపల్లి రవి కిరణ్ తదితరులు


హేమవతి నగర్‌లోని శివసేన యూత్ అసోసియేషన్ గణనాథుడి వద్ద పూజలు చేసిన జనసేన పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాజేష్ సాహూ, నిర్వాహకులు విజయ్, అనిల్, స్వామి, జగదీష్, శ్రీనివాస్


వికాసపురి కాలనీలో దేరంగుల శ్రీనివాసరావు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, టీడీపీ నాయకుడు నారాయణస్వామి, భానుప్రకాష్, వెంకటేశ్వరరావు


వెంగళరావునగర్ అయ్యప్ప మైదానంలో పూజలు చేసిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, సీహెచ్ వెంకటేశ్వరరావు


సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అన్నదానం చేస్తున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు, రమేష్ వైట్ల, సీహెచ్ హరిప్రసాద్, రాజేష్, కార్యవర్గ సభ్యులు వర్దెల్లి బాపురావు, పద్మావతి, శ్రీనివాస్ తీగుల్ల


జనార్దన్‌ను అభినందిస్తున్న మాజీ మేయర్ రామ్మోహన్

జూబ్లీహిల్స్ టికెట్ మున్నూరుకాపులకు కేటాయించాలి

బంజారాహిల్స్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మున్నూరు కాపులకు అన్ని రాజకీయ పార్టీలు టికెట్ కేటాయించాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్దన్ డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాపు, మున్నూరు కాపు ముఖ్యనాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు టికెట్ కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. మున్నూరు కాపు మహాసభ నాయకుడు ఎం.లక్ష్మణ్ మాట్లాడుతూ రామ్మోహన్‌కు టికెట్ ఇస్తే గెలిపిస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, లండన్ డిప్యూటీ మేయర్ అరేటి ఉదయ్, కాసారం రమేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అంజన్ కుమార్ యాదవ్

అంజన్ కుమార్ యాదవ్‌కు టికెట్ ఇవ్వాలి

వెంగళరావునగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్ యాదవ్‌కు టికెట్ ఇవ్వాలని వెంగళరావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నారు. పార్టీ డివిజన్ ఇన్‌చార్జి మనోజ్ యాదవ్ అధ్యక్షతన గురువారం వీడియో గల్లీలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అంజన్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉప ఎన్నికలో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ఎన్నిక పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ రాంచందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, సీనియర్ నాయకులు మక్బూల్, మోసిన్ ఖురేషి, రాణి, ఇందిర, నాగేంద్ర, అహ్మద్, సందీప్, జోగేందర్ సింగ్, ఎర్ర కృష్ణ పాల్గొన్నారు.

ఉమేష్‌చంద్ర ఆదర్శనీయుడు

అమీర్‌పేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక శక్తుల చేతిలో అసువులు బాసిన ఐపీఎస్ చదలవాడ ఉమేష్‌చంద్ర పోలీసులకు ఆదర్శనీయమని సీఐడీ(మహిళా భద్రతా విభాగం) డీఐజీ సుమతి అన్నారు. ఉమేష్‌చంద్ర వర్ధంతి సందర్భంగా గురువారం ఎస్ఆర్ నగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహం వద్ద ఆమెతోపాటు ఏసీబీ డీఐజీ విజయ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తూ తోటి సిబ్బంది కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ఉమేష్‌చంద్ర పోలీస్ వృత్తికి వన్నె తెచ్చారన్నారు. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ రాఘవేంద్రరావు, ఉమేష్‌చంద్ర తల్లిదండ్రులు వేణుగోపాల్‌రావు, నయనతార, కుర్ర రంగారావు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పోలీస్ అధికారులు

యువతి ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో యువతి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా పెనుబల్లికి చెందిన గుగులోత్ శిరీష(23) ఎల్లారెడ్డిగూడలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ ఉద్యోగం చేస్తుంది. బుధవారం హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి సోదరుడు తేజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నాలాపై రంధ్రం.. పొంచి ఉన్న ప్రమాదం

కృష్ణానగర్ నుంచి వెంకటగిరి వెళ్లే ప్రధాన రహదారి కనకదుర్గ ఆలయం కమాన్ పక్కన రోడ్డుపై మురుగు తొలగించేందుకు గురువారం వాహనం వచ్చింది. మురుగును తొలగిస్తుండగా, అప్పటికే శిథిలావస్థకు చేరిన నాలాపై రంధ్రం ఏర్పడింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి రంధ్రంకు మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు.

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి)


కృష్ణానగర్ కనకదుర్గ కమాన్ వద్ద నాలాపై ఏర్పడిన రంధ్రం


మురుగును శుభ్రం చేసేందుకు వచ్చిన వాహనం మొరాయించడంతో నెడుతున్న సిబ్బంది

మైత్రివనం వద్ద వ్యర్థాల తొలగింపు..!

● వరద నీటి కాల్వను శుభ్రపరుస్తోన్న జీహెచ్ఎంసీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట మైత్రివనం వద్ద ముంపు ముప్పు పరిష్కార చర్యలపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించింది. సమస్య శాశ్వత పరిష్కారానికి కన్సల్టెంట్ ద్వారా అధ్యయనం చేయిస్తోన్న సంస్థ.. తాత్కాలిక ఉపశమనం దిశగా చర్యలకు శ్రీకారం చుట్టింది. మైత్రివనం వద్ద మూసుకుపోయిన వరద నీటి కాల్వ క్లీనింగ్ పనులను గురువారం ప్రారంభించారు. మధురానగర్, ఇతర ప్రాంతాల నుంచి మురుగునీరు వరద నీటి కాల్వలో చేరుతోంది. దీంతో ముంపు సమస్య తీవ్రమవుతోంది. ఇటీవల వానలకు ప్రధాన రహదారిపై మూడు, నాలుగు అడుగుల మేర వరదనీరు నిలిచింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సమస్య తలెత్తడంతో సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో రోడ్డు కింద వరద నీటి కాల్వలో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిస్తున్నారు. క్లీనింగ్ పనులను చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ పరిశీలించారు. పూర్తిస్థాయిలో వ్యర్థాలు తొలగించాలని, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.


మైత్రివనం వద్ద వరదనీటి కాల్వలో వ్యర్థాల తొలగింపు పనులను పరిశీలిస్తున్న సీఈ రత్నాకర్

రాజ్‌కుమార్‌గౌడ్ మంచితనాన్ని మరువలేం : తలసాని


రాజ్‌కుమార్‌గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

ఖైరతాబాద్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మంచితనానికి మారుపేరుగా నిలిచిన మూల రాజ్‌కుమార్‌గౌడ్‌ను మరువలేకపోతున్నామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం పీవీ నరసింహారావు మార్గ్‌లోని జలవిహార్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకుడు రాజ్‌కుమార్‌గౌడ్ దశదిన కర్మ జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఏఐ టెక్నాలజీతో రాజ్‌కుమార్ పలకరించినట్టుగా రూపొందించిన వీడియో చూసి కుటుంబ సభ్యులు, బంధువులు కంటనీరు పెట్టారు. ఆయన జ్ఞాపకాలను గుర్తు చేస్తూ పాడిన పాటలకు భావోద్వేగానికి గురయ్యారు. కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్‌యాదవ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, దానం నాగేందర్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, అంజన్ కుమార్ యదవ్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, ఎంఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మహేశ్వరి, హేమలత తదితరులు పాల్గొన్నారు

ఎస్బీ హెడ్‌కానిస్టేబుల్‌పై దాడి కేసులో 9మంది అరెస్ట్

బోరబండ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణపతి నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎస్.ఆర్.నగర్ ఎస్బీ కానిస్టేబుల్ రామకృష్ణపై దాడి చేసిన 11మందిలో 9మందిని బోరబండ పోలీసులు అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. ఎస్పీఆర్ హిల్స్ ఆరోగ్యనగర్‌కు చెందిన డెలివరీ బాయ్ అర్నాల్డ్ మారియో(21), యూసుఫ్‌గూడ సాయిగంగా రెసిడెన్సీలో నివసించే కర్నూలు జిల్లాకు చెందిన డ్యాన్సర్ బొర్రా అజయ్‌కుమార్(32), సనత్‌నగర్ వినయ్ గ్రౌండ్స్‌కు చెందిన కారు డీలర్ అఖిలేష్ సింగ్ (30), నానక్‌రాంగూడకు చెందిన ఇమిగ్రేషన్ సర్వీసెస్‌లో పనిచేసే ధర్మ నెల్సన్(32), సనత్‌నగర్ బల్కంపేటకు చెందిన కార్ల డీలర్ దాసరి కృష్ణ(26), ఖైరతాబాద్ ఆనంద్‌నగర్ కాలనీకి చెందిన అడ్వకేట్ కలిమిలి చరణ్ సయిూష్(28), మియాపూర్ పాత హఫీజ్‌పేట్‌కు చెందిన అడ్వకేట్ ముదిగొండ లోకేశ్ (23), ఖైరతాబాద్ తుమ్మలబస్తీకి చెందిన విద్యార్థి యెల్లాబోయిన ఉమామహేశ్(29), ఖైరతాబాద్ న్యూ సీఐబీ క్వార్టర్స్‌కు చెందిన విద్యార్థి పొల్దాస్ రిత్విక్(28) అరెస్టయ్యారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ నుంచి కృష్ణానగర్ వెళ్తున్న భీమ్‌రావు మెట్రో పిల్లర్ నెంబర్.1541 వద్దకు రాగానే వెనక నుంచి వేగంగా వచ్చిన కారు(టీఎస్ 03ఈక్యూ 4646) బలంగా ఢీకొట్టింది. భీమ్‌రావు కిందపడడంతో ఎడమ చెయ్యి విరిగింది. ఈయన తండ్రి మణిపాటి సదానందం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నిబంధనలు పాటించాలి : ఏసీపీ


మురళీకృష్ణ

పంజాగుట్ట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి ఉత్సవ నిర్వాహకులు నిబంధనలను పాటించాలని, శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిమజ్జన శోభాయాత్రలు జరుపుకోవాలని పంజాగుట్ట పోలీస్ సబ్ డివిజన్ ఏసీపీ పి.మురళీకృష్ణ సూచించారు. శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు మీరితే చట్టప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గురువారం ఆయన పంజాగుట్టలో విలేకరులతో మాట్లాడారు. ఈ సంవత్సరం పంజాగుట్ట, మధురానగర్ పీఎస్‌ల పరిధిలో 562 విగ్రహాలు ఏర్పాటయ్యాయన్నారు. ఉత్సవాలు చివరి దశకు చేరుకుంటున్న క్రమంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పంజాగుట్ట, మధురానగర్ పోలీస్‌స్టేషన్ సిబ్బందికి తోడు అదనంగా ఒక డీఎస్పీ, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది ఎస్ఐలతో పాటు 258 మందికి పైగా సిబ్బంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చారని తెలిపారు. విగ్రహాలు తరలిస్తున్న వాహనాలను ఎప్పటికప్పుడు ముందుకు నడిపించేందుకు పుషింగ్ పార్టీలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పంజాగుట్ట పీఎస్ పరిధిలో 224, మధురానగర్ పీఎస్ పరిధిలో 338 విగ్రహాలు ప్రతిష్ఠించారని, మొత్తం 10 పికెట్లు, 19 పుషింగ్ పార్టీలు, 15 మొబైల్ పార్టీలు, 7 మొబైల్ క్రేన్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఊరేగింపును కెమెరాల ద్వారా చిత్రీకరించనున్నామని, వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే చాలా విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని, చివరి రోజు 138 విగ్రహాలు నిమజ్జనానికి తరలుతున్నాయని తెలిపారు. విగ్రహాలు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనానికి రానున్న నేపథ్యంలో చివరి విగ్రహం తమ పరిధి దాటే వరకు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

నటుడికి ఆర్థిక సాయం

బంజారాహిల్స్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న నటుడు రామచంద్రకు మనం సైతం స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. వెంకీ సినిమాతో పరిచయమైన రామచంద్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. పక్షవాతం రావడంతో ఆర్థికంగా చితికిపోయాడు. విషయం తెలుసుకున్న మనం సైతం నిర్వాహకుడు కాదంబరి కిరణ్ గురువారం అతడిని పరామర్శించి రూ.25 వేలు అందజేశారు. 'మనం సైతం' సంస్థ ద్వారా అనేకమంది సినీపరిశ్రమకు చెందిన వారికి సాయం అందిస్తున్నామని కిరణ్ తెలిపారు.


నటుడు రామచంద్రకు ఆర్థిక సాయం అందజేస్తున్న కాదంబరి కిరణ్

భావి భారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

ఎర్రగడ్డ, సెప్టెంబరు 4 (ఆంధ్ర జ్యోతి): రేపటి భావి భారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని సొసైటీ ఫర్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ ప్రోగ్రెస్(షిప్) అనాథాశ్రమ నిర్వాహకురాలు డాక్టర్ నిర్మల గూడపాటి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎర్రగడ్డలోని అనాథాశ్రమంలో ఆమె మోతీనగర్‌లోని త్రీ ఏంజెల్స్ స్కూల్‌కు చెందిన 22 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో షిప్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డాక్టర్ నిర్మల


ముస్లిం మత పెద్దలతో సమావేశమైన ఏపీపీ సుబ్బయ్య, సీఐలు

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి: ఏసీపీ

అడ్డగుట్ట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని గోపాలపురం డివిజన్ ఏసీపీ సుబ్బయ్య నిర్వాహకులకు సూచించారు. గురువారం గోపాలపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ మిలాదునబీ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మిలాదునబీతో పాటు వినాయక చవితి పండుగలను ప్రతీ ఒక్కరు గౌరవించాలన్నారు. కార్యక్రమంలో గోపాలపురం, తుకారాంగేట్, మారేడుపల్లి సీఐలు మధుకుమార్, శీకాంత్‌రెడ్డి, వెంకటేష్‌లతో పాటు ముస్లిం సోదరులు మతపెద్దలు పాల్గొన్నారు.


ఇన్‌చార్జి తహసీల్దార్ రాజునాయక్‌కు సన్మానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

డిప్యూటీ తహసీల్దార్‌కు కాంగ్రెస్ నేతల సన్మానం

అడ్డగుట్ట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి తహసీల్దార్ భీమయ్య గౌడ్ ఇటీవల పదవీవిరమణ పొందారు. ఆయన స్థానంలో రాజు నాయక్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా రాజు నాయక్ బాధ్యతలు చేపట్టారు. మండల కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా చైర్మన్ గంట రాజు సాగర్, సికింద్రాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత కృష్ణారావు, సీనియర్ నాయకులు దొమ్మేటి శివకుమార్‌లు గురువారం మండల కార్యాలయంలో ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు.

వేతన అమలుపై అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- జాయింట్ సెక్రెటరీ, మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ పీజీ అండ్ పెన్షన్స్ ధ్రూబజ్యోతి సేన్‌గుపా

చిలకలగూడ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యలు, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని జాయింట్ సెక్రెటరీ, మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ పీజీ అండ్ పెన్షన్స్ ధ్రూబజ్యోతి సేన్‌గుప్తా చెప్పారు. 8వ వేతన సంఘం పెన్షనర్లకి వర్తించదని ఎక్కడా పేర్కొనలేదని, వేతనం అమలుపై అపోహలు, అసత్యప్రచారాలను పెన్షనర్లు నమ్మవద్దని అన్నారు. గురువారం చిలకలగూడ, ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 67లక్షల మంది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లున్నారని, నాలుగు లక్షల కోట్లు చెల్లిస్తున్నామన్నారు. 30లక్షల మంది ఉద్యోగులు, అధికారులు వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తుండగా, రైల్వేలో 14లక్షల మంది విధులు నిర్వహిస్తునారని తెలిపారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి అసోసియేషన్లు, సంఘాలు కృషి చేయాలని, ఫ్యామిలీ పెన్షన్ అర్హులైన వారికి అందేటట్లు చూడాలని సూచించారు. సీనియర్ సెక్షన్ మాజీ ఆఫీసర్ శోభ నిలిపి వేసిన తన పెన్షన్ ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. ఫెడరేషన్ అధ్యక్షుడు యస్. శ్రీధర్, జోనల్ కార్యదర్శి పి.యుగంధర్, ఏజీ ఆఫీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి లీలాప్రసాద్, ఇస్రో పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి పరంధామం. రైల్వే ఆఫీసర్ అసోసియేషన్ కార్యదర్శి సుకుమారన్, ఎస్‌బీఐ ఆఫీసర్ తదితరులు ధ్రూబజ్యోతి సేన్ గుప్తాకు శాలువ కప్పి సత్కరించారు.



గాంధీ మెడికల్ కాలేజీ ఆవరణలో ర్యాలీ ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా

కిడ్నీ రోగుల్లో అవగాహన పెరగాలి

అడ్డగుట్ట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కిడ్నీ వ్యాధులపై రోగుల్లో అవగాహన పెరగాలని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా అన్నారు. గురువారం గాంధీ మెడికల్ కాలేజీ ఆవరణలో వైద్యులతో పాటు వైద్య విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం వైద్యులపై ఉందన్నారు. జెనెటిక్స్ వల్ల వచ్చే కిడ్నీ రుగ్మతల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న నెఫ్రాలజీ వైద్యులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశేఖర్ రావు అభినందించారు. కార్యక్రమంలో నెఫ్రాలజీ విభాగం వైద్యులు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎంపీహెచ్ఓ వేణుగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

శ్మశానవాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అడ్డగుట్ట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నార్త్ లాలాగూడలోని సత్యహరిశ్చంద్ర శ్మశానవాటికలో షెడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ప్రత్యేక చొరవతో శ్మశానవాటికను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నక్కా మధు, మనోహర్, దాసరి శ్రీనివాస్, అమర్, ఎల్లయ్య, అయోధ్య, శంకర్, గోనే శ్రీను, సలీం, జావెద్‌గౌడ్, రమా, కనకమ్మ, భాగ్య వర, శ్మశానవాటిక అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


రాజ్ కుమార్ గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

మంచికి నిలువెత్తు రూపం రాజ్‌కుమార్: తలసాని

ఖైరతాబాద్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మంచి తననానికి నిలువెత్తు రూపం మూల రాజ్‌కుమార్ గౌడ్ అని, అతడిని మరువలేకపోతున్నామని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం పీవీ నరసింహారావు మార్గ్‌లోని జలవిహార్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకుడు రాజ్‌కుమార్ గౌడ్ దశదిన కర్మ జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఏఐ టెక్నాలజీతో రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులను పలకరించినట్టుగా రూపొందించిన వీడియో చూసి కుటుంబసభ్యులు, బంధువులు కంటనీరు పెట్టారు. ఆయన జ్ఞాపకాలను గుర్తు చేస్తు పాడిన పాటలకు భావోద్వేగానికి గురయ్యారు. కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్‌యాదవ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, దానం నాగేందర్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అంజన్ కుమార్‌యదవ్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, ఎంఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మహేశ్వరి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు చదువు చెప్పడం ఒక్కటే కాదు..
పాఠశాల అభివృద్ధి కూడా ముఖ్యం

సొంత డబ్బుతో టాయిలెట్లకు తలుపులు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయురాలు శ్రీలత

తిరుమలగిరి సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పడం ఒక్కటే కాదని, పాఠశాల అభివృద్ధి కూడా ముఖ్యమని నిరుపించారు. తన జీతంలో కొంత డబ్బు వెచ్చించి బాలురు, బాలికలకు వేర్వేరుగా టాయిలెట్లు నిర్మించారు బొల్లారం సదర్ బజార్‌లోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలను ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మాడల్ స్కూల్‌గా తీర్చిదిద్దింది. అంతకు ముందు బాలికల టాయిలెట్స్‌కు తలుపులు లేకపోవడంతో శ్రీలత టీచర్ తలుపులు ఏర్పాటు చేయించారు. నీటి సమస్య తలెత్తడంతో బోర్‌వెల్, పాఠశాలలోకి రాత్రి వేళ మద్యం బాబులు రాకుండా సొంత డబ్బుతో గేటును, పాఠశాల ఆవరణలో చుట్టూ టైల్స్‌ను వేయించారు. మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి ఒక ఆయాను ఏర్పాటు చేసి సొంతంగా డబ్బు ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 153 మంది విద్యార్థులు చదువుకుంటు న్నారు. ఈమెను 2015లో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్న తీరు తెన్నులను పరిశీలించి విద్యాశాఖ సిఫార్సులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి బెస్ట్ టీచర్ అవార్డును అందజేశారు.



బెస్ట్ టీచర్ అవార్డు తీసుకుంటున్న శ్రీలత (ఫైల్)

2021లో రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ కూడా బెస్ట్ టీచర్ అవార్డును ప్రకటించగా కలెక్టర్ శర్మన్ చేతుల మీదుగా అందుకున్నారు. 2019లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా వాసవీ క్లబ్ సంస్థ వారు కూడా శ్రీలతకు అవార్డును అందజేశారు.

ఎక్కడ పనిచేసినా పాఠశాల అభివృద్ధే లక్ష్యం

- నిరంతరం కృషి చేస్తున్న మల్లికార్జునరెడ్డి



చిలకలగూడ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఏ స్కూల్‌లో పని చేసిన ఆ పాఠశాల అభివృద్ధికి నిరంతరం పని చేసే వ్యక్తి కె.మల్లికార్జునరెడ్డి. 1996లో నగరంలోని పికెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా విధుల్లో చేరి, అనంతరం బన్సీలాల్‌పేటలోని మేకలమండి పాఠశాలకి బదిలీ అయ్యారు. ప్రస్తుతం మెట్టుగూడ డివిజన్ చింతబావి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యుడిగా విధులు నిర్వహిస్తు ఎంతోమంది టీచర్లకి ఆదర్శంగా నిలుస్తున్నాడు. మేకలమండి పాఠశాలకి 2009 సంవత్సరంలో భూమి సేకరించి శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాడు. గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి కోచింగ్‌తో పాటు, విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు, స్టేషనరీ అందజేస్తున్నాడు. ప్రస్తుతం చింతబావి పాఠశాలకి సరైన దారి లేక ఇబ్బందులుపడుతుంటే హైడ్రా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కనుగొన్నాడు. విద్యార్థులకి కంటి పరీక్షలు, స్టేషనరీ, క్రీడా సామగ్రి వంటివాటితో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల పథకం క్రింద బాత్‌రూంలు ఏర్పాటు, సురక్షిత తాగు నీరు అందించటానికి అవసరమైన చర్యలు చేపట్టి పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాడు.

వంద శాతం ఉత్తీర్ణకు కృషి



మారేడుపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): లాలాపేట్ ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణ సాధించేందుకు కృషి చేశా. సాయంత్రం వేళల్లో ప్రత్యేక క్లాసులకు హాజరైన విద్యార్థులకు (అల్పాహారం) స్నాక్స్ అందించాను. ఈ ఏడాది జూలై నెలలో 250 మంది విద్యార్థులకు సొంత డబ్బుతో బూట్లు కొని ఇప్పించాను.

- శైలజ, ఇంగ్లిష్ టీచర్

విద్యార్థులకు నచ్చజెప్పి స్కూల్‌కు తీసుకొస్తా



మారేడుపల్లి, సెప్టెంబర్ 4 (ఆంధ్రజ్యోతి): మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ క్రమం తప్పకుండా స్కూల్‌కు వచ్చేలా ప్రణాళికలు రచించి, అందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో తొలుత మాట్లాడుతాను. ఒక వేళ విద్యార్థులకు స్కూల్‌కు రాకపోతే వారి ఇంటికి వెళ్లి నచ్చజెప్పి స్కూల్‌కు తీసుకు ని వస్తాను. స్కూల్ నిర్వహణ బాధ్యతలతో పాటు విదార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తున్నాను. ప్రభుత్వం స్కూల్లో చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతముగా కొనసాగిస్తున్నాము.

- పద్మావతి, సైన్స్ టీచర్, అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాల

ఆదర్శంగా నిలుస్తున్న లాలూ నాయక్: ఎమ్మెల్యే


ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు బానోతు లాలూ నాయక్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

బోయినపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి బాపూజీనగర్‌లో ని పభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోతు లాలానాయక్ పలువురు ఉపాధ్యాయులకు ఆదర్శం గా నిలుస్తున్నాడని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడం జిల్లా గుర్రం గూడెంలో జన్మించిన లాలూనాయక్ తల్లిదండ్రులు రోజువారీ కూలీలు. అలాంటి నిరుపేద కుటుంబంలో జన్మించిన లాలూనాయక్ ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ విద్యాభ్యాసాన్ని పూర్తి చేశాడు. 2019లో బోయినపల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ హైస్కూల్‌కు బదిలీ వచ్చారు. ప్రస్తుతం బోనోతు లాలూ నాయక్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. బాల్యంలో తాను పడిన కష్టాలు తన విద్యార్థులు పడకూడదని, నిత్యం వారితో ఉంటూ విద్యతో పాటు మంచి అలవాట్లు, క్రీడల్లో ప్రోత్సహిస్తున్నాడు. పాఠశాలలో విద్యార్థుల కోసం సొంత నిధులతో సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి విద్యార్థులకు మన సనాతన ధర్మంపైన అవగాహన కల్పిస్తూ భక్తి భావాలు కూడా నూరిపోస్తున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారు. గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.


విద్యార్థులతో హెచ్ఎం, టీచర్లు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శమని నల్లగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (డిజిటల్‌స్కూల్) ప్రధానోపాధ్యాయుడు చిన్నాబత్తిని శౌరీ అన్నారు. గురువారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్లగుట్టలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ ప్రియ ఉపాధ్యాయులు వలే తయారై స్కూల్‌కు వచ్చారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ప్రధానోపాధ్యాయుడై చిన్నాబత్తిని శౌరీ శాలువతో సత్కరించగా ఆయన ఉపాధ్యాయులనందరినీ సత్కరించాడు. కార్యక్రమలో ఉపాధ్యాయులు జాకీరా సుల్తానా, శైలజా, సుమలత, కిరణ్మయి, తరుణ్, రాములు, కుమారి, ప్రసన్న, అనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి: ఎమ్మెల్యే శ్రీగణేశ్



అవార్డులు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సూచించారు. శ్రీగణేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బాలం రాయి క్లాసిక్ గార్డెన్స్‌లో టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్‌లోని ప్రభుత్వ పాఠశాలల ఉత్తమ అధ్యాపకులకు ఆయన అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు బస్తీల్లో పర్యటించి, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు విద్య ఔన్నత్యాన్ని వివరించాలని కోరారు. తాను కూడా బస్తీల నుంచి వచ్చి, ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని, ఈ స్థాయికి వచ్చినట్టు చెప్పారు. విద్యతోపాటు వ్యాపార వేత్తగా, రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్నానని తెలిపారు. వ్యాపారవేత్తగా మాత్రమే ఉంటే సమాజ సేవ చేయడం కష్టమని, రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధిగా గెలిసే విస్తృతంగా ప్రజలకు సేవ చేయవచ్చని పేర్కొన్నారు.ప్రపంచంలో దొంగలించలేని విద్యను మనకు అందించే గురువులను సత్కరించుకోవడం మనందరి కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ బాలునాయక్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు(స్కూల్స్) మదన్‌మోహన్‌రెడ్డి, వీరలక్ష్మి, యూనియన్ నాయకులు రామసుబ్బారావు, విశ్రాంత ఉపాధ్యాయులు భిక్షపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాతికేళ్ల తాగునీటి సమస్యకు పరిష్కారం

- బోయినపల్లి మార్కెట్‌కు అంతర్గత పైపులైన్ ఏర్పాటు
- పాలకమండలి చొరవతో ప్రత్యేక నిధులు విడుదల

సికింద్రాబాద్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): పాతికేళ్ల క్రితం ఏర్పడిన బోయినపల్లి వ్యవసాయ మార్కెట్‌లో నేటి వరకూ మంచినీటి కనెక్షన్ లేదు. ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి మార్కెట్ ఆవరణలోని ట్యాంకులు, వాటర్ ట్యాంకుల్లో నింపి సరఫరా చేస్తున్నారు. దాంతో జంటనగరాలతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే రైతులు, ఇక్కడ పని చేసే కూలీలు, మార్కెట్ సిబ్బంది, కమీషన్ ఏజంట్లు నీటికోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే నీటిసరఫ శాశ్వత పరిష్కారానికి ప్రస్తుత కమిటీ చైర్మన్ రాగీరు ఆనంద్ బాబు నేతృత్వంలోని పాలక మండలి సభ్యులు ప్రత్యేక దృష్టి సారించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌కు సమస్యను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంపై కంటోన్మెంట్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్‌తో చర్చించారు.మంచినీటి ప్రధాన పైప్‌లైన్‌ను మార్కెట్‌లోకి అనుసంధానం చేయడానికి రూ. 55 లక్షలు ఖర్చు అవుతుందని, ఈ మొత్తాన్ని భరిస్తే నీటి కనెక్షన్ ఇవ్వడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. దాంతో శ్రీగణేష్ సూచన మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్, ఇతర పాలక మండలి సభ్యులు మార్కెటింగ్ శాఖ అధికారులతో, కమీషన్ ఏజంట్లతో మాట్లాడారు. ప్రధాన పైప్‌లైన్‌కు అయ్యే వ్యయాన్ని మార్కెట్ భరిస్తే, అంతర్గత కనెక్షన్లు తీసుకునేందుకు కమీషన్ ఏజంట్లు సిద్ధంగా ఉండేలా కృషి చేశారు. ఇదే విషయం రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, మార్కెంటింగ్ శాఖ అధికారులతో ఎమ్మెలే శ్రీగణేశ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చర్చించారు. వారి ప్రయత్నాలు ఫలించడంతో తాజాగా రూ. 55 లక్షలు మార్కెటింగ్ శాఖ విడుదల చేసింది. ఈ మొత్తాన్ని బోయినపల్లి మార్కెట్ చైర్మన్ రాగిరు ఆనంద్‌బాబు, వైస్‌చైర్మన్ డి.బి.దేవేందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి వెంకన్న, వర్తకుల సంఘం అధ్యక్షుడు దేవేందర్, సభ్యులు ప్రభాకర్, దుర్గేశ్ గౌడ్ తదితరులు గురువారం కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌కు చెక్కు రూపంలో అందచేశారు. త్వరలోనే మంచినీటి కనెక్షన్ పైప్‌లైన్ పనులు ప్రారంభం కావడానికి మార్గం సుగమమైంది.


కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్‌కు రూ.55లక్షల చెక్కు అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరు ఆనంద్‌బాబు తదితరులు

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి


మృతిచెందిన వృద్ధుడు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): నెల రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతిచెందాడు. ఆగస్టు 6న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాంపై గుర్తుతెలియని వృద్ధుడు(70) అపస్మారకస్థితిలో పడి ఉండగా, గమనించిన రైల్వే పోలీసులు అతడిని గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి టీ షర్ట్‌పై పీఎస్ మేనేజ్‌మెంట్ అని ముద్రించి ఉందని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచామని, ఆచూకి తెలిసిన వారు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డబ్బు సంపాదనకు బైక్ చోరీలు

- దంపతుల అరెస్ట్, 6 వాహనాలు స్వాధీనం

బౌద్ధనగర్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటు పడిన దంపతులు సులువుగా డబ్బు సంపాదనకు చోరీలకు పాల్పడుతున్నారు. రెక్కీ నిర్వహించి పార్కు చేసిన వాహనాలను అపహరించుకు పోతున్నారు. దంపతులను అరెస్ట్ చేశారు. గురువారం చిలకలగూడ సీఐ అనుదీప్, క్రైం ఇన్‌స్పెక్టర్ రమేష్ గౌడ్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన వంశీ తన తండ్రిని ఆగస్టు 20న గాంధీ ఆస్పత్రిలో అడ్మిట్ చేశాడు. వంశీ తన బైకును గాంధీ ఆస్పత్రిలోని మదర్ చైల్డ్ హాస్పిటల్ (ఎంసీహెచ్) వద్ద పార్కు చేసి వార్డులోకి వెళ్లాడు. తిరిగి బయటకు వచ్చి చూడగా కనిపించలేదు. ఆగస్టు 25న చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగా, దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఆలేరు మండలం కొలనుపాకు చెందిన వినోద్, పావని దంపతులుగా గుర్తించారు. బైకు నెంబరు ఆధారంగా చిలకలగూడ చౌరస్తాలో దంపతులను పట్టుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. భువనగిరి స్టేషన్ పరిధిలో 2 బైకులు, చిలకలగూడ స్టేషన్ పరిధిలో చోరీ చేసిన 4 మొత్తం ఆరు బైకులను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించామని తెలిపారు.


రసూల్‌పురాలో గణేశుడిని దర్శించుకున్న కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి


అడ్డగుట్టలో తుకారాంగేట్ ఎస్సై కిరణ్‌కుమార్, బీజేపీ నాయకులు


వారాసిగూడ బ్రాహ్మణ బస్తీలోని మండపంలో పూజలు చేస్తున్న చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి



లంబోదరుడికి లక్షఫలార్చన

- 9 రోజు భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు

సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజక వర్గాలలో గణేశుడు మండపాలలో 9వ రోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. రసూల్‌పురాలో కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి, అడ్డగుట్టలో తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ ఎస్సై కిరణ్ కుమార్, బీజేపీ నాయకులు పూజలు చేశారు. వారాసిగూడ బ్రాహ్మణ బస్తీలో విజయగణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపంలో చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి, సీతాఫల్‌మండిలో బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు మేకల సారంగపాణి, ప్రకాశ్‌నగర్‌లోని వినాయక మండపంలో నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ ప్రత్యేక పూజలు చేశారు. సికింద్రాబాద్ ఆర్పీ రోడ్డులో డివిజన్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ దుండిగళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణనాధుడిని టీపీసీసీ అబ్బర్వార్, డీసీసీ సికింద్రాబాద్ రాచమల్ల సిద్దేశ్వర్ దర్శించుకున్నారు. చిలకలగూడ మునిసిపల్ మైదానంలో బీజేపీ సీనియర్ నాయకుడు బండపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడికి లక్షఫలాలతో ప్రత్యేక పూజ నిర్వహించారు .బత్తాయి, నారింజ, ఆపిల్, దానిమ్మ,పుచ్చకాయ, జామ, అరటి, వంటి వివిధ రకాల పండ్లతో పూజ అనంతరం అందంగా చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది . మధ్యాహ్నం మహాహారతి అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు మర్రి రాంరెడ్డి కాలనీలో కాలనీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపంలో గణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం జరిగిన ఉత్సవాలకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. బోయినపల్లి పోలీస్ స్టేషన్ వద్ద రాణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సహకారంతో ఏర్పాటు చేసిన విద్యా గణపతి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు వచ్చి గణనాథుడికి పూజలు నిర్వహించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాక హనుమాన్‌నగర్‌లో హనుమాన్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. లాలాపేట్ చౌరాస్తాలో జై భవాని జైశివాజీ యువ సమితి అధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన చేశారు. వెస్ట్ మారేడుపల్లి శివ అసోసియేషన్ అధ్వర్యంలో వెయ్యి మందికి అన్నదానకార్యక్రమం నిర్వహించారు. సోమాజిగూడ డివిజన్ అమీర్‌పేట ప్రాంతంలోని శ్రీలక్ష్మిగణపతి దేవాలయంలో బుధవారం రాత్రి వైభవంగా పల్లకి సేవను ఆలయ నిర్వాహకులు నిర్వహించారు.


మర్రి రామ్‌రెడ్డి కాలనీలో గణపతి ఉత్సవాలకు హాజరైన ఎంపీ ఈటల

-(సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ బృందం)